శంకర శతకము

13249

శంకరశతకము

(భావతరంగములు)

★

రచయిత

యార్లగడ్డ సింహాచలము నాయుడు

బందలుప్పి.

శ్రీ

శంకరశతకము

(భావతరంగములు)

రచయిత

యాళ్ల సింహాచలము నాయఁడు

బండలుప్పి.

సర్వహక్కులు
గ్రంథకర్తవి.

12 ఫిబ్రవరి 1939 సం॥రం॥

భాస్కర ముద్రాక్షర[illegible]
ముద్రితము,
రాజమహేంద్రవరము.

విన్నపము.

అప్పుడప్పుడు, నాయనుభవముల వలనను, భక్తితోఁ గూడిన యుత్సాహము వలనను, కలిగినభావముల కనురూపములగు పద్యముల సంపుటీకరణమే యీచిన్నపుస్తకము. దీనిఁ జూచి దయతో సవరించిన మద్గురువర్యులును, సంగమవల్స జమీందారుగారి యాస్థానవిద్వచ్ఛిరోమణులునునగు బ్రహ్మశ్రీ తనికెళ్ళ ప్రకాశశాస్త్రులవారికిని, మ. రా. శ్రీ పెద్దింటి రామస్వామినాయుఁడు (యమ్. ఏ. ఆనర్సు) గారికిని, ఆంధ్ర గీర్వాణకవితా విశారదులగు మ. రా. శ్రీ ద్వాగెపు రెడ్డి అప్పలనాయుఁడు (కర్షకమహర్షి) గారికిని, కృతజ్ఞతా పూర్వకవందనములు సమర్పించు చున్నాను.

ఇయ్యది భక్తుల కేమేని నుపయుక్త మగుచో భక్తజనబాంధవుండు శ్రీపరమేశ్వరుని కరుణాకటాక్ష బాత్రుండనై ధన్యుండ నౌదు నన్న యాసచే దీనిఁ బ్రకటించినాఁడను.

ఇది నా ప్రథమప్రయత్న మగుటవలన నిం దెక్కు లోపము లుండవచ్చును. సహృదయులు నాదోషముల మన్నించి, సవరణలను దయతోఁ దెల్పుదురేని వారియెడల కృతజ్ఞుండనై ముందుముందు సవరించుకొనియెదను.

ఇట్లు విన్నవించు సజ్జనవిధేయుఁడు,
యీర్ల సింహాచలము నాయుఁడు,
సి లే [illegible] ము స స బు,
అండ్ డిస్ట్రిక్టు బోర్డు మెంబరు.

8—2—39
బందలుప్పి
(Via) Parvatipur

ఆశీర్వాదము.

ధీ చతురుండు సత్కవి వి
ధేయుఁడు తావక పాదపద్మ పూ
జా చరితార్థ వెల్మకుల
జాతుఁడు మత్ప్రియశిష్యుఁడైన సిం
హాచలనాయకాగ్రణిఁ జి
రాయురుపేతునిఁ జేసి భక్తలో
కోచితమైన యీశతక
మున్నతిఁ బొందఁగ నిమ్ము శంకరా.

ఇట్లు,

తనికెళ్ళ ప్రకాశశాస్త్రి,

మృత్యుంజయ నగరము.

పండితాభిప్రాయము.

మ. రా. శ్రీ దూళ్ళ సింహాచలము నాయుఁడుగారిచే రచియింపఁబడి ప్రకటింపఁబడిన 'శంకరశతకము' నామూలాగ్రముగఁ జదువుట తటస్థించినది. దానిని జదివిన పిమ్మట నీక్రింది యభిప్రాయమును వ్రాయ బుద్ధి జనింపఁ బద్యరూపమున వ్రాసితిని. ఇందలి ప్రతిపద్యంబును భక్తి బోధకమై ప్రాచీన కవిపుంగవుల పోకడలతో నిండి యాంధ్రభాషా వధూటి కొకయమూల్యాలంకారముగ నున్నదనుటలో నతిశయోక్తి యించుకయు లేదు. వీరి కవిత యాచంద్రతారార్కముగ నుర్వి నిలచుగాక యనియు నిట్లే మరికొన్ని రసవత్తరములైన గ్రంథరాజములను రచించి యాంధ్రభాషాయోష నలరింతురనియు నాశించుచున్నాను.

చ. సలలితమైన శబ్దసిద్ధి ♦ నాఘువులౌ పదగుంభనాదులున్

సులలితమైన శైలియును ♦ సూనృతసూక్తులు భావనోక్తికల్

బళిబళి యంచు పండితులు ♦ పల్కులు దాఁ దలలూచి మెచ్చఁగా

సలిపితివయ్య సత్కృతిని ♦ శంకరు నేఁ డిట పూర్ణభక్తిను.

రాజమహేంద్రవరము,
11—2—39.

ఇట్లు,
పండిత మల్లాది లక్ష్మీనరసింహశాస్త్రి.

శంకరశతకము.

శా. శ్రీగౌరీరమణీకళత్రా! యభవా! ♦ శ్రీకంఠ! లోకాధిపా!
యోగిశ్రేష్ఠవశీకృతా! సత్కృతీ! ♦ యోగీంద్రచూడామణీ!
వాగీశాదిసమస్తదేవవినుతా! ♦ వ్యక్తా! మహాదేవ! యీ
శా! గోవిందసఖా! వృషధ్వజ! భవా! ♦ శర్వా! శివా! శంకరా.

ఉ. అంగజభంగ! శీతనగ ♦ జాత్మసరోరుహభృంగ! భస్మలి
ప్తాంగ! కృపాంతరంగ! సక ♦ లాఘచయోరుతమఃపతంగ! నా
రంగధరోత్తమాంగ! వృష ♦ రాజతురంగ! విశత్పయోజనా
తంగ! సమగ్ర గృహస్థ గను స ♦ దా శివలింగ! శుభాంగ! శంకరా.

మ. కరుణాంతఃకరణా! యనంగహరణా! ♦ గౌరీశ! సంరక్షణా!
యమునాగాధరణా! కరస్థహరిణా! ♦ యోగోల్లసద్ధ్యానవనా!
నరిభక్తాఘనివారణా! బహుగుణా! ♦ పాపావళీభంజనా!
నర బృందారక పూజ్యమాన చరణా! ♦ నన్నేలుమా! శంకరా.

చ. చదువంగ లేదు వ్యాకరణ ♦ శాస్త్రము, ఛందముజంద మెన్నఁడున్
మొదలె యెఱుంగ నట్టిఁడను ♦ మూర్ఖుఁడ నజ్ఞుఁడఁ బోల నెప్పు లేన్
మొదలిడి వ్రాయఁ బూనితిఁ బ్ర ♦ మోదమునన్ శతకంబు భక్తి మెం
దుడఁ గన నెప్పుడుం జేయుదువో? ♦ తోడ్పడి యంతకుఁ బాలి శంకరా.

ఉ. కల్పన లెన్ని యేసి నిపి ♦ కావ్యము వే రచియించునట్టి సం
కల్పము లేదు; శక్తియును ♦ గల్గ; ది టీశతకంబు భక్తి నా
సల్పినకార్య మంచు నసి ♦ శంబును నాలన మందె, దక్షు, నా
యల్పత గారవంబు వెల ♦ యంగ క్షమించుము దేవ! శంకరా.

శా. ప్రాసం దోసము లెన్నియేనిఁ గలుగున్, ♦ భావార్థముల్ దప్పు, నే
దోసం బేగతి నున్న భక్తిపరతం ♦ ద్రుంచైన నీభక్తుఁ న
న్నోస్వామీ! దయ సాకుమయ్య! సదయా! ♦ యో భక్తసంపోషకా!
'దాసోహ' మ్మని 'పాహి మా' మనియెదన్ ♦ ధ్యానింతు శ్రీశంకరా.

చ. శిరమున గంగ, పార్శ్వమున ♦ శీతనగాత్మజ, యూరులం దొగిన్
గరివదనుండు, స్కందుఁడును ♦ గ్రాలఁగ, భక్తవరుల్ నుతింపఁగా
సరసను వీరభద్రుఁడును ♦ చండియు భృంగియు నందికేశుఁడున్
బరగఁగఁ గొల్వుఁ దీరు నినుఁ ♦ బ్రార్థనఁ జేతు గిరీశ! శంకరా.

మ. హర! గంగాధర! మేరుభూధరధరా! ♦ యార్యామనోనాయకా!
పరమాత్మా! కరుణాకటాక్ష! పరమేశా! ♦ పాపాటవీపావకా!
యరిశ్రోత్రా! శరదిందుగాత్ర! కమలా ♦ ప్రాణేశనేత్రా! యీ
శ్వర! నన్నుం దయఁ [illegible] ♦ [illegible]! [illegible]! శంకరా.

చ. శిరమున గంగయుక్త జడలు ♦ శీతకరుండును వన్నె మీఱఁగాఁ,
గరమున శంఖమున్ ఢమరు ♦ కంబుఁ త్రిశూలము వెలుఁగుచుండఁగా
నురమున నక్షమాలికయు ♦ నుజ్జ్వలభూతియుఁ జెన్నుమీఱ, భా
సురగతి దర్శనం బొసఁగు ♦ శూలి! యుమాపతి! నాకు శంకరా.

ఉ. గారవ మార భక్తులను ♦ గాచెడి దైవము నీ వటంచు, సం
సారమహార్ణవోత్తరణ ♦ సాధన మిం పెసఁగన్ భవత్పదాం
భోరుహసేవ యంచు నెదఁ ♦ బోల్చి భజించెదఁ బ్రోవరా! హరా!
మారహరా! గిరీశ్వర! యు ♦ మావర! పాపవిదూర! శంకరా.

చ. అనయము నీవె సర్వ మని ♦ యాత్మ భజించెడి భక్తకోటికిన్
గనఁగొని వారిబాధలను ♦ గాధల వారిపి సౌఖ్య మిచ్చి ర
క్షణ మొనరించు టొప్పు; నను ♦ నీ వనాదరణంబుఁ జూపఁగాఁ
జనునొకొ? పార్వతీరమణ! ♦ చంద్రకళాధర! శర్వ! శంకరా.

మ. భవదీయాంఘ్రిసరోరుహద్వయము స ♦ ద్భక్తిన్ భజింతుఁ; గృపా
లవ మేనిన్ గనుపట్ట; దేటికది మే ♦ లా? నిన్ను భావించు భ
క్తవరుల్ ముక్తికి భుక్తికిన్ గొదువ రెంటన్! మా ♦ దైవంబ! నీ వెంతవాఁ
డవు? నిన్నున్ గొనియాడ నాకగునె వే ♦ ద్యున్ బాపయున్ శంకరా.

మ. కరుణన్ నీప్రియభక్తుఁ డంచు చెలిమి మా ♦ ర్కండేయమౌనీంద్రుము
గ్రకృతాంతాపాయముఁ దప్పఁ ద్రోచి యముఁగ ♦ ర్వంబెల్ల మాయించి తీ
వ్రర! ని న్నేమని సంస్తుతింతుఁ? ద్రిజగ ♦ ద్వంద్యం బమోఘంబు నీ
కరుణాపాంగవిలోకనం; బదియు ర ♦ క్షామంత్రమున్ శంకరా.

ఉ. కంటికి ఱెప్పవోలె నను ♦ గాచెడి భారము నీది; నాయెదన్
గంటివి నిన్ను భక్తిమెయిఁ; ♦ గావు మటంచును వేఁడుచుంటి; నీ
కంటెను వేఱ దైవము నొ ♦ కండును గానము; నిక్క మింతె! మ
న్కంటి! యుమాధిపా! యఘహ! ♦ కల్మషనాశన! యీశ! శంకరా.

ఉ. భక్తుల దేహమానసిక ♦ బాధలఁ గాంచి [illegible] శేయ [illegible]
శక్తిఁ గలట్టివాఁడ వని ♦ సత్కృపచేత నయాంచితంబ యౌ
దృక్కుఁడ నౌదు వంచు విని ♦ [illegible]
యుక్తినొ రూపు మాపి యభ ♦ [illegible]

మ. నరు నేలింది హాళుశక్తియే యగు సుమా! ♦ [illegible]
బ్బుఱు; దాక్షాయణి నేలు టెల్లి మృషః యా ♦ [illegible]
ధ్య; ఋషీశాదులఁ బ్రోచు టంతయు నస♦[illegible] యగున్; [illegible]
పరిపూర్ణంబగు ప్రేమఁ బ్రోవనియెడన్ ♦ [illegible] ప్రియా! [illegible]

మ. అరయన్ శ్రీసిరియాళభూవరుని పై ♦ [illegible]
నరు పైఁ జంద్రుని పైఁ గుమారకుని పై ♦ [illegible]
నరభక్తుండగు మృకండుపుత్రునిపయిన్ ♦ [illegible]
కరుణాతేశము నాపయిం [illegible] శ్రీ ♦ [illegible]!

ఉ. రమ్మ భవత్కృపారసము ♦ రందముఁ జిమ్ముము భక్తకోటికిన్
నెమ్మి వరప్రదాన మిడు ♦ నెమ్మది నమ్మి మహేయు లభా
గమ్మున కేలుఁ దమ్మి నిడి ♦ గాఢతమమ్ముగు ప్రాణమ్ము గా
నమ్మను జేయుచుంటి నను ♦ నమ్మిలిఁ బ్రోవు శివా! శంకరా.

శా. లోకానీకము శ్రీలునట్టి దొరి! కే ♦ స్తోయిన్ దలం జేర్చి నీ
'పాకారిప్రముఖామరాదివినుతా ♦ పాలింపుమా'! యంచు నే
నేకాలంబును వేఁడు వాఁడ దయచే ♦ నిష్టార్థసంపూర్ణుఁ గా
వే కావంగను రమ్మ భక్తవశఁగదా ♦ భీమా! శివా! శంకరా.

ఉ. వాసము నీకు కొండ్యగిరి ♦ పావని గంగ శిరంబునన్ సహో
వాసము చక్రిత్రోడ నర ♦ వాహనుఁ డాప్తుఁడు నారద్ర ధార్త్మ
శాసన మానుమేరుగిరి ♦ యర్చన … గణంబుచేత దే
వా! నను లేరి నీకు దినుఁ ♦ బ్రోచినఁ గొలుచు బ్రోవు శంకరా.

ఉ. పూవగు వజ్రమే; యనల ♦ మున్ జల మౌను; జలంబు భూమియౌ;
భూవలయంబు వార్ధి యగు; ♦ మూర్ఖుడు సజ్జనుడౌ; నశేషమౌ
సేవకుఁడౌను; విరోధియును ♦ స్నేహితుఁడౌ: భవదీయవాంఛ నో
దేవుఁడ! శక్తిమంతుఁడవు ♦ దీవన లిమ్ము నుతింతు శంకరా.

ఉ. కొందఱు దివ్యదేహులుగఁ ♦ గొందఱు హీనశరీరు లట్లుగాఁ
గొందఱు బుద్ధిమంతులుగఁ ♦ గొందఱు బుద్ధివిహీను లట్లుగాఁ
గొందఱఁ బ్రేమమూర్తులుగ ♦ గొందఱఁ బ్రేమవిహీను లట్లుగాఁ
నిందఱి నిన్నిచందముల ♦ నీ యిలఁ జేసితి వేమి? శంకరా.

మ. ధనవిద్యాబలరూపభాగ్యగరిమచే ♦ తేజ గొందఱున్నారు నీ
తనయుల్; గొందఱు బిచ్చ లెత్తుచును వి ♦ ద్యాహీనులున్ బీదలు
న్నను ధ్యానించుచుఁ బిల్చుచున్ గనము ♦ న్నే నమ్మియున్నారు; వా
రిని బ్రేమన్ గని బ్రోవుమయ్య! పిత గా ♦ రిభాధ! శ్రీశంకరా.

శా. తప్పుల్ చేసినవారి ని ర్దయతన్ ♦ దండింతు నం చందువా!
తప్పుల్ చేయరొ యెవ్వరైన? పితరుల్ ♦ దండించి మేల్ ప్రోవలెన్
ద్రిప్పం జూడరొ? ప్రీతిఁ గన్గొనరొ? ధా ♦ త్రిన్ బుత్రకుల్ చేయు నా
తప్పుల్ యొప్పులుగాఁగఁ జూచి కృపచే ♦ తన్ బ్రోవుమా! శంకరా.

ము. విసయంబుల్ బడిపడన్ పరంబులఁ గొనన్ ♦ వెన్నుండి నిన్ గొల్చెకే
నిను నీభక్తులు బాధఁ జేతు రనియా ♦ నీవాల మం దర్పయున్,
నను బాము త్క్రిష, దుర్నిమేసఁ బులితోల్ ♦ భస్మంబుగాఁ దాల్చి, యా
ఘనభూతావళిసేవఁ గైకొనుట? యో ♦ కాలాంతకా! శంకరా.

శా. నీవామాంకము పార్వతీయుతము; తత్ ♦ స్నేహంబునన్ జేసి యో
దేవా! నీహృదయంబు ...యి యగుచో ♦ దక్షేంద భక్తేశ!
స్నేవే నాయఁడవైన నెట్లు భువనా ♦ నీకంబు రంజిల్లఁగన్
రావే దీనశరణ్యా! సారకృపమై ♦ రక్షింపవే శంకరా.

శా. నీవే దేవుఁడ, వీవె రాజువును, నీ ♦ వే మిత్రుండవు, [illegible]
న్నీవే తల్లివి, నీవె తండ్రివి, సదా ♦ నిన్నే స్మరింతున్ [illegible],
నీవే నాకును తోడునీడగుదు గా ♦ దే? ని న్నెదన్ [illegible]
దేవా! సర్వజగచ్ఛరణ్యా! కృప నన్ ♦ దేర్పన్ [illegible].

ఉ. ఎవ్వఁడు కర్త లోకమునకు? ♦ నెవ్వఁడు భర్తయు [illegible]?
నెవ్వనియందుఁ జూడనగు ♦ నీజగ? మెవ్వఁడు [illegible]
నెవ్వఁడు పూర్ణుఁడై వెలుఁగు? ♦ సూక్ష్మతముండును, [illegible]
నెవ్వఁడు సర్వసాక్షి, పర మేశ్వరుఁ? డంతయు నీవె శంకరా.

ఉ. ఎవ్వఁడు సర్వభూతహితుఁ? ♦ డెవ్వఁడు సర్వమునందు [illegible]?
డెవ్వఁ డనంతుఁ డవ్యయుఁడు? ♦ నెవ్వఁడు పుణ్యుఁడు [illegible]
మెవ్వఁడు బ్రోచు భక్తతతి? ♦ నెవ్వఁడు [illegible]?
డెవ్వఁడు నిత్యుఁ? డట్టి విభు ♦ నే [illegible] శంకరా.

శా. ఈశుం డన్న, మహేశ్వరుం డనిన, ను ♦ [illegible]శుం డనన్, గౌరినా
థేశుం డన్నను, గుహసామి యన [illegible] ♦ మేశుం డనన్, [illegible]
శ్వేశుం డన్నను, [illegible] డన, రా ♦ మేశుం డనన్, [illegible]
కేశుం డన్నను, నామభేదములు నీ ♦ కే ధాత్రిలో శంకరా.

ఉ. నీదగు నంతమున్ దెలియ ♦ నేరక, బ్రహ్మలు భూ[illegible]
మోద మొసంగు, చామరుని ♦ మూ[illegible] దా[illegible]
వెదగునేమొ యం చనిరి; ♦ [illegible]యొగా[illegible]
వే దివిఁ దిరుగుచుండు శశి ♦ వెల్గునె పూవయి నీకు శంకరా.

చ. 'ధరణిభరంబు సర్వమును ♦ దాల్చె ననంతుఁ' డంచు [illegible]
క్కరణిని జూచి 'భూభరణ ♦ శక్తిసమేతుఁ డనంతుఁడైన [illegible]
య్యురగ విభుం డొకండె' యని ♦ రూపాలుఁ జేసి ప్రవర్ష; [illegible]
బరయు వసుంధరాధరుఁడ ♦ వైన యనంతుఁడ నీవె శంకరా,

చ. 'శివుఁడు దిగంబరుం' డనెడి ♦ శిష్టవచోక్తి వివేకహీనతన్
'భవునకు లేదు చీర' యని ♦ పల్కిరి నీదగు భక్తులో యుమా
ధవుఁడ! యనంతమై వెలయు ♦ తావక పావన విశ్వమూర్తికిన్
సువసన రాజియై వెలయు ♦ నూ! నలుదిక్కులై, దేవ! శంకరా.

ఉ. పాపుల రూపు మాపఁగ ను ♦ పాయముఁ జేసి రమాకళత్రు లో
కోప కృతిన్ దలంచి హిత ♦ మొప్పఁగఁ బంపుదు మాటి; కింక నీ
వా పరమాత్ముఁ గొందువు మ ♦ హాస్త్రము గానని లోకులందు; రో
పాప వినాశకా! యభవ! ♦ భక్తజనావన! శర్వ! శంకరా.

ఉ. కాము నణంచి తండ్రు సరి ♦ గాదది; కాముఁడు లేఁడె యీ భువిన్?
కాముఁడు లేక నెమ్మి యి జ ♦ గంబభివృద్ధికి వచ్చునే! నల్లెడన్
గామ విజృంభణంబు నెనఁ ♦ గన్ గనుచుందుము; గాన నోర్పుమై
కామము నీవు గెల్చి తన ♦ గల్గుట యుక్తము సుమ్ము శంకరా.

మ. హర! భూతేశుఁడ వండ్రు నిన్నెలమిన్నై ♦ నార్యుల్; తదర్థప్రభా
గరిమం బారయమిన్ బిశాచపతి యి ♦ క్కాలాంతకుం డండ్రు ని;
న్నరయన్ సత్యము, పంచభూతములు నీ ♦ స్వాధీన మందుండుటన్
సరిగా "భూత పతీ" యటంచనుట మేల్ ♦ సర్వేశ! శ్రీశంకరా.

మ. జగమే దేహము నీకు; నాజగతిలో ♦ జన్మింపఁగాఁ జేసి నా
వుగదా! స్త్రీపురుషావళిన్; గనుక శం ♦ భుం డర్ధనారీశ్వరుం
డగు నంచున్ భువిఁ గొంద ఱందు; రెదియో ♦ కైనన్, విమర్శింపగా
జగదాధారుఁడ వీవు బ్రోవు నను నీ ♦ శా! ధూర్జటీ! శంకరా.

చ. భసితము మేనఁ బూసికొని, ♦ వస్త్రముఁగా గజచర్మధారణం
బు సలిపి, యుండ నిల్లుఁ, దిన ♦ బువ్వయుఁ, గూర్చెడి కోర్కెలేక, నీ
వసమువిరాగివై తిరుగు ♦ వట్టి గతింగన, జన్మబంధ మీ
డెసఁ దొలఁగున్ సుఁడీ యనుచుఁ ♦ దెల్పుటగాదొ, దేవ! శంకరా.

మ. మును లూతోరగదంతులన్ గరుణమై ♦ ముక్తాత్ములన్ జేసి నా
వనుభల్లూకశతులున్ దురాత్మకులు నీ ♦ రంచెంచకన్ భక్తరా
జిని గాపాడుదు నంచు తెల్పుటె గదా ♦ శ్రీకాళహస్తీశ్వరుం
డను పేరున్ గనినావు వందన మిదే ♦ దైశ్వర్యదా! శంకరా.

ఉ. ముందల బాణుఁ డిచ్చలును ♦ బూని మహాతప మాచరించి నీ
కుం దగు కోర్కెఁ గోరుమనఁ ♦ గోరఁడె ద్వారముఁ గాయ నిన్ను, చా
మందినదాకఁ బాదముల ♦ నందిన వెన్కను జుట్టుఁ బట్టవా
రుందురు గాదె లోకమున, ♦ నూర్జిత పాపవినాశ! శంకరా.

మ. మును భస్మాసురుఁడెంతొ దీక్షమెయి నిన్ ♦ బూజించి, ప్రార్థించి, ద
ర్శన లాభంబు వరంబునొంది, మఱి, మున్ ♦ జంపంగ నెంచెన్నినున్;
దనచేఁ దానె యణంగిపోయెఁ బిదపన్; ♦ ధాత్రిన్ కృతఘ్నత్వ మె
వ్వని కేసిన్ శుభకారి యౌనె? శివ! శ ♦ ర్వా! యీశ్వరా! శంకరా.

మ. అరియన్ బుణ్యజనాశ్రయుండవను వా ♦ క్యార్థంబుఁ దర్కించి శ్రీ
దలచు నిన్ రాక్షసపక్షపాతి వని రా ♦ తర్కంబు చూడ న్నిజే
తరమే యీ నటుఁ గాదయేనిఁ త్రిపుర ♦ ధ్వంసంబు మిథ్యాకథా
కరమై పోవదె? దేవదేవ! త్రిజగత్ ♦ కల్యాణదా! శంకరా.

మ. భువి సన్మానికిఁ బాపకర్మపటుకున్, ♦ భూనేత్రికున్, పీదకున్,
జవ దాటంగనురాదు మిత్తి పరమే ♦ శా! సర్వ దేవాళికిన్;
భవుఁ డంచున్ గొని నెంచి నిన్ను సభవు ♦ న్నాం మెంచి భావించ; నన్వా
మి! విరూపాక్ష! యనశ్వరా! తలఁతు నిన్ ♦ మృత్యుంజయా! శం.

మ. జగతీనాథుఁడ వీవు; సర్వమును నీ ♦ సంతానమై యొప్పెడిం
తేఁ గరంబల్లరిఁ బ్రోచు భార మరయ ♦ న్నీదౌట, న వే నేకం
ఠంగదా! నాదగు తప్పులన్ మఱచి ని ♦ న్నర్థించు నన్నేలు మా
యగజానాథ! యుమాపతీ! యభవ! స ♦ ర్వాత్మా! శివా! శంకరా.

మ. మనుజుల కర్మసూత్రముల ♦ మార్గమునన్ గల మబ్బుఁ గాని, నిం
చిన నిజకర్మబంధము, న ♦ శిక్షితచిత్త మంత్రోపద నిన్ భజిం
చిన సుజనాళిఁ బొందదని, ♦ చెప్పిరి పెద్దలు; సంస్మరింతు నే
మ్మనమున భక్తిచే నిను: న ♦ మస్కృతి నీకిదె: బ్రోవు శంకరా.

చ. కుజనులు పాపముల్ సలుపఁ ♦ గొంకరు: [illegible] సూంచియున్న యా
ప్రజలు ధరిత్రి కెంతయు భ ♦ రంబుగ నున్నలుమున్న వారు: వా
రి జతనముల్ గనంగఁ, దగు ♦ కీర్తుల వాని సహించి, భక్తితో
సుజనులఁ బ్రోవ, శక్తుఁడవు ♦ నమ్ము నమున్ దయ నేలు శంకరా.

ఉ. త్యాగ వివేకముల్ విడిచి ♦ తాల్మిని దూరముఁ జేసి సౌమ్యతే
భోగ విలాస లోలురయి ♦ భూత దయాలవ శూన్యులైన యు
ద్యోగుల బారినుండి దయ ♦ తో నయ శాలుల నెల్లఁ బ్రోవ నీ
వే గతి కావవే పశుప ♦ తీ! గిరిజాధవ! దేవ! శంకరా.

మ. కుమతుల్ నీతివిహీను లక్కట! పలు ♦ క్రోధంబునన్ భక్త సా
ఘము నెంతే నలయింపఁ జూచెదరు, వీ ♦ కన్ రచ్చకున్ లాగ ను
ద్యమముల్ జేతురు, వారి యత్నములు మా ♦ యన్ జేసి మా బోంట్లకున్
బ్రమదం బీవొడఁ గూర్చు, మూర్ఖ దుష్కృత తా ♦ రానాథ! శ్రీశంకరా.

ఉ. ధర్మపథానుగాముల వి ♦ ధానముఁ జూచి, సహింపలేక దు
ష్కర్మ కళా కలాపమును ♦ సాధుల నెట్టిని రుక్కుఁ జూచు దు
ష్కర్ములు లెందఱో గలరు; ♦ గాని, నిజం బెటు వోవునె? దాఁగునే
ధర్మము? సర్వసాక్షివి, స ♦ దా గని భక్తులఁ బ్రోవు శంకరా.

మ. హితమున్ నొక్కని కోర్కెమాట; యదియే ♦ హేయంబుగాఁ దోఁచు నే
గతినో వేఱొక వ్యక్తి; కెయ్యదియు ప ♦ ల్కన్ రాకయుండంగ నే
మతితో నేని వశంబె? కార్యతతులన్ ♦ మానం బెటుల్? పేర్మి నూ
త్కృత నెల్లప్పుడు గాంచు నీవు గలుగన్ ♦ మాకేమి? శ్రీశంకరా.

శా. ఏకాలంబున, నేనరుం డెచట నే ♦ యేరీతిగా, నేల నే
యేకార్యంబుల, నాచరించుఁ గనుఁగో, ♦ నేదక్షులున్ లేరు; నీ
వాకార్యంబుల మంచిఁ గూర్చుచు నయం ♦ బుం దుండఁగాఁ జేయుమా
శ్రీకాళీ వనితా హృదబ్జసవితా! ♦ చిద్రూప! శ్రీశంకరా.

మ. ధన ముస్నంతనె కన్నుఁ గాన కకటా! ♦ ధర్మప్రబోధంబులన్
గనకే తుచ్ఛవిలాససౌఖ్యములనో ♦ కల్పించి వెచ్చించు వా
రిని సన్మార్గముఁ బట్టఁ జేయఁ గలవా ♦ రెన్ [illegible]పుమా, నీవు ద
క్క; నుతింతు న్నిను వారి ధర్మరతులం ♦ గాఁ జేయుమా శంకరా.

ఉ. నేరము లేనివారిఁ గన ♦ నేర మటంచును చెప్ప లావఁగా
మేరను నాదు నేరములు ♦ మీఱు ననంగను లెక్కయేమి? నా
నేరము లెల్ల సైచి నను ♦ నీదగు భక్తుఁ గటాక్షమించి యో
పార కృపాకరా! మునిజ ♦ నావన! బ్రోవుము దేవ! శంకరా.

శా. ‘పాపిం గావఁగ నేల యంచు భువి సం ♦ ప్రీత్యాత్మఁ జేయంగ నే
లా, నావిర్భవ మీయనేల’ యని కా ♦ లాతీతమున్ జేయకే,
‘సూనుం [illegible]చును, [illegible]చును సదా ♦ [illegible]చుసం’
[illegible] నను [illegible] గృ[illegible] ♦ [illegible]

ఉ. పాపముఁ జేయనట్టి నరుఁ ♦ బాలనఁ జేయఁగ నెవ్వఁడేల? నీ
ప్రాపునకై యతించు పలు ♦ పాటుల నొందఁగ నేల? లేశమేన్
పాపముఁ జేసినట్టిఁడె కృ ♦ పన్ గనుమంచు నుతించు వానికా
పాపముఁ బాపి బ్రోచుటయె ♦ భావ్యము, నైజము నీకు శంకరా.

మ. నిను సంపూర్తిగ నమ్మి నిన్ దలఁచుచు ♦ న్నిఁ బ్రార్థనల్ చేయు పా
వనులా భక్తుల సర్వకార్యముల దే ♦ వా! లోటు లేదెన్నఁడున్
విను ముమ్మాటికి నీవె దిక్కనుచుఁ గా ♦ చింతున్ ననున్ బ్రోవుమా
ఘనచంద్రానలనేత్ర! శత్రుహరణా! ♦ యీశా! శివా! శంకరా.

ఉ. ఎంతటి క్లిష్ట కార్యతతి ♦ నేనియు, నీనిజ భక్తబృంద ము
త్యంతము సూక్ష్మమార్గమున ♦ దాటి జయంబును, గాం[illegible] సం
చింతయు వింటిఁ; గంటి నిజ ♦ మీశ్వర; నీపదసేవనంబు ను
స్వాంతముతోడఁ జేయు నరు ♦ భాగ్యమె భాగ్యము దేవ! శంకరా.

ఉ. ఇంతటి ప్రేమమూర్తి వని, ♦ యింతటి భక్తజనావనుండ వం,
చింతకుమించు ప్రాసలవ ♦ హీనుఁడనై తెలియంగలేక, నీ
చింతన సర్వకాలమును ♦ జేయఁగనైతి, క్షమింపుమయ్యా! పా
పాంతక! యంత కాంతక! స్మ ♦ రాంతక! నిన్ వినుతింతు శంకరా.

ఉ. నీపదపద్మపూజ విడి ♦ నేరను: ధ్యానముఁ జేయనేరఁ నే
నే పనిఁజేయఁ జాల నెపు ♦ డీశ్వర; చీటికి మాటికిన్ గడు
స్నేహయి భావ ముంతు, నను ♦ నీక్షణ ముంచినఁ బాల ముంచిన
స్నేహయి భారమున్ గలదు ♦ నీలగళా! నటరాజ! శంకరా.

మ. జననం బందుటకున్ ఫలంబు జగదీ ♦ శా! నీదు ధ్యానంబు, న
ర్చనయున్, సేవయు, నీయుతీ యగును; వి ♦ శ్వాసంబునద్భక్తి స
న్మనయుంబున విడనాడుచుండెద నా ♦ ధ్యానాథ! దీవింపుమా
యనపందాశ్రిసలనేత్రా! భక్తవినుతా! ♦ యీశా! శివా! శంకరా.

మ. ధనమూ లేదు, బలంబు సున్న, మఱి, [illegible] ◆ [illegible]
ధనసంపత్తియుఁ జాల తక్కువ, సమ ◆ [illegible],
మన సార న్నిను సంస్మరించుటయు, స ◆ [illegible]
ధనమున్ విద్యయు భోగభాగ్య బలముల్ ◆ [illegible].

ఉ. స్నానము దివ్యతోయముల ◆ సల్పఁగ లేదు, [illegible]
కానఁగ నేగ లేదు, నిను ◆ గానముఁ జేయఁగ లేదు, [illegible]
దానము లెవ్వియున్ గరము ◆ దారతఁ జేయఁగ లేదు, [illegible]
ధ్యానముఁ దక్క నొండెఱుఁగ, ◆ దర్శన మిచ్చియుఁ [illegible].

చ. తెలిసినవాఁడఁగాను, గురు ◆ దేవునిఁ గొల్చెడి వాఁ[illegible], [illegible]
కొలఁది నెఱింగి సజ్జనులఁ ◆ గొల్చెడివాఁడ, భవ[illegible]
తలఁపున వాక్కునన్ గ్రియలఁ ◆ దావక చింతయుఁ [illegible]
జలు నొనరించు భక్తుఁడను ◆ జాల మిఁ[illegible] [illegible].

ఉ. నామములేదు కార్యతతి, ♦ సామ్యత లేదు [illegible],
నీమముతోడ నీదు జప ♦ నిష్ఠలఁ బుచ్చుట లేదు కాలము [illegible],
గోముగఁ గామవృక్షమునఁ ♦ గోరిక లీరిక లొత్తుచుం[illegible], దా
వే మముఁ బ్రోవవే పశుప ♦ తీ! గిరిజాధవ! దేవ! శంకరా.

మ. ఘన విద్యావృత గర్వమున్ విడిచి, వృథా ♦ దంభ[illegible] బ్రోచి [illegible]
వన రూపాది మదంబులన్ దునిమి, భా ♦ వం బందునఁ గా[illegible] [illegible]
ఘనవం బందక యుండఁ జూచి, యఘ పా ♦ రావారమున్ [illegible]
జన్న సరుం డిమ్ముల నీదయన్ గను సదా ♦ సందే[illegible] శంకరా.

ఉ. ఎంత ధనంబు గల్గిన మ ♦ రెంతటి రూపము విద్య [illegible]
నెంతటి వంశమందు జని ♦ యించియు నెం[illegible] బలం[illegible]:
కెంతటి సాహసంబు, గుణ ♦ మెంతటి భోగము లబ్బిన[illegible]. [illegible]
చ్చింతన లేని వో వృథయౌ ♦ [illegible]

ఉ. మత్తగజంబు లట్లు మద ♦ మత్సరముల్ దలసూపు చుండు బా
గ్రత్తవహించినన్ దఱుచు ♦ కామముఁ గ్రోధము లోభమోహముల్
చిత్తము నొంచి చంచలముఁ ♦ జేయఁగఁ జూచుచు నీసి ద్రుంచి నా
దృష్టిఁ జెలంగునట్లు నను ♦ దివ్యము ప్రోవఁగ జేతు శంకరా.

మ. భవకూపంబుఁ దరింప నిత్యమును నీ ♦ పాదాంబుజాతంబు ను
ల్లవమై తోడ్పడకున్న నెట్లు ఘనసంగున్ ♦ భక్తిల్ దగన్ పార్వతీ
ధవ! నీదివ్య కటాక్ష వీక్షణ ప్రసా ♦ దప్రాప్తి చేతన్ గదా
భవబంధంబులఁ ద్రెంపఁ జాలి; రటులే ♦ పాలింపు నన్ శంకరా.

మ. నిను ధ్యానించి విముక్తిఁ గాంచిన మునుల్ ♦ నీపాద కంజాత సే
వనచే ధన్యత నొందినట్టి యనఘుల్ ♦ భక్తాగ్రగణ్యుల్, సదా
గణనీయాత్ములు గారె? వారలగుటన్ ♦ కల్యాణ సంధాతవై
నిను సేవించి నాను కంపఁగ నీలము ♦ ... యున్ శంకరా.

ఉ. నీకరుణా కటాక్ష మహా ♦ నీయమితామృత సేచనంబునన్
గాక; మదంతరంగము వి ♦ కాసము గాంచుట దుర్లభంబు; లో
కైక శరణ్య! నాకలత ♦ యంతయు మాయఁగఁ జేసి బ్రోవు మో
నాకధునీ సతీ హృదయ ♦ నాయక! భక్తుఁడ నయ్య! శంకరా.

శా. భావాతీతుఁడ వీవటంచు విబుధ ♦ వ్రాతంబు కేల్ మోడ్చి నే
భావింపంగల వాఁడనే? యెటుల నిన్ ♦ భావింతు రా మాపుచే
బ్రోవ న్నేర్చిన ప్రోఢవంటు: యది మా ♦ పుణ్యంబె యౌ నెప్పటిన్
రావే యోగిమనః ప్రపంచ సువిహా ♦ రిప్రౌఢధీ! శంకరా!

మ. నమువంగా లిఖియింపఁ బూను నప్పుడున్ ♦ సల్లాప కాలంబునన్
నిదురం జెందఁగ నున్నకాలమునఁ బా ♦ నీయంబు భక్ష్యంబు లం
బొఁదలన్ గైకొనువేళ, నూత్న వసనం ♦ బున్ గొన్న కాలంబునన్
ముద కెల్లప్పుడు నీదు నామముఁ దలం ♦ తున్ బ్రోవుమా శంకరా.

మ. హరి పాదోద్భవమైన జాహ్నవి ననా ♦ యాసంబుగా నాసిస
స్వైరమాశోభితమై పవిత్రమయి పూ ♦ ర్ణత్వంబునై నాగనా
ర్వి రహిం జెందఁగ స్వర్ణదీవిమల వా ♦ రిన్ మాకుఁ జేకూర్చు నీ
కరుణాపూరితభావమున్ దలఁతు శ్రీ ♦ కంఠా! శివా! శంకరా.

ఉ. లోకవినాశ తత్పర వి ♦ లోలగుణ త్రిపురాసురాధమా
నీకముఁ ద్రుంచి, లోకతతి ♦ నిల్పిన, నీమహనీయ సాహసో
ద్రేక పటిష్ఠతాగరిమ, ♦ దీన జనోద్ధరణాభిలాషయు,
న్నీకరుణా స్వభావమును, ♦ నెమ్మదినెంచి నుతింతు, శంకరా.

చ. మును సుధకై సురాసురులు ♦ భూరి బలంబున క్షీర వారిధిన్
పనిఁగొని ద్రచ్చఁగాఁ, బొడము ♦ పావక భీకర కాలకూటమున్
గని, జగముల్ నశించునని, ♦ గ్రక్కున మ్రింగియు, కంఠసీమ నుం
చిన కరుణా స్వభావ! నినుఁ ♦ జింతనఁ జేసి నుతింతు శంకరా.

మ. పరమానందము జీవితంబు ఫలమై, ♦ భావ్యంబునై, ముఖ్యమై,
యరిషడ్వర్గ విదూరమై, యవధియై, ♦ యాత్మానుసంధాన సం
భరితంబై, తగునంచుఁ దెల్పుటకె నీ ♦ భావంబునన్ బెద్దఁ జే
సి రసావేశిత నాట్యమున్ సలుపు నిన్ ♦ సేవింతు శ్రీశంకరా.

ఉ. జీవిత ఖేలనంబునను ♦ జీఁకటియే యన నొప్పుమాయ; దు
ర్భావము దొంగయై, జనని ♦ భాతి వెలింగెడి నిన్నుఁ జేరఁగాఁ
బోవఁగ నీయ కడ్డమగుఁ; ♦ బూనికతో నినుఁ జేరుటే గదా
పావనమయ్యె, నాటకును ♦ పంట సమాప్తియు నౌను శంకరా.

ఉ. నాటక రంగమందు నట ♦ నా కుశలత్వముఁ బొందువానిఁ గా
నాటిక మేటి వేసముల ♦ నర్తనఁ జేయు ప్రధాని మాన్పి, నా
నాటక రీతిఁ బట్టి జన ♦ నంబుల యంతర మిచ్చుచో జగ
న్నాటక సూత్రధారుఁడవు ♦ నా నటనంబును దిద్దు శంకరా.

చ. సతి సుత బంధుమిత్రాలును ♦ జాలఁగఁ గూర్చి నివాస భక్ష్య భో
గ తతి నసామ్యతన్ గొనడి ♦ కాంక్షల నిక్కెలఁ బొన్చి, నీయెడన్
మతి నిలుపంగ లేని యటు ♦ మమ్ములఁ జేసియుఁ జాటు నుండి యే
కతమున మమ్ముఁ జూచెదవు? ♦ కార్యముఁ దెల్పవదేమి? శంకరా.

చ. పిలువక యాట లాడికొను ♦ బిడ్డల కష్టసుఖాల నెంచకే
పిలిచిన వారి కోరికల ♦ వేగమఁ దీర్చెడి తల్లివోలె, నిన్
దలఁచని వారి నష్టి విడి ♦ తానక భ నిమగ్నులైన భ
క్తులఁ దగ వారి కర్మమని ♦ ద్రోయక, ప్రోచెద వీవు శంకరా.

చ. ఒక నరు వేడనేల? మఱి ♦ యొక్కనిఁ బ్రార్థన చేయనేల? నిం
కొకనికి లొంగనేల? మఱి ♦ యొక్కనిఁ గాంచి భయంబుఁ జెందనే
ల? కరయుగంబు మోడ్చి సక ♦ లంబును జక్కఁగఁ జేయుమంచు స
న కలుషమైన భావమున ♦ నర్చనఁ జేసెదఁ బ్రోవు శంకరా.

ఉ. త్యాగధనుండు, సజ్జనుఁ డు ♦ దారు సహాంకృతి చేసివాఁడు బా
గోగుల నెంచి కర్మతతి ♦ నోలి నొనర్చు మహాత్ముఁ, డేదురు
ద్యోగములేని శాంతిమత ♦ యోగిగదా యలగాంధి; వాని కి
వేగతి బ్రోవవే పశుప ♦ తీ! గిరిజాధవ! దేవ! శంకరా.

చ. మును హరనాథ క్రీస్తులును, ♦ బుద్ధుఁ, డశోకుఁడు, జీవహింస నా
శనమగు రీతిగాఁ దగు ప్ర ♦ చారము సల్పిరి త్యాగమూర్తులై;
యనిశము నేఁడు గాంధి ఋషి. ♦ యట్టులె సత్యపథానువర్తియై
జనుల కహింస నేర్పెడిని ♦ సాత్వికుఁడై: గని బ్రోవు శంకరా.

ఉ. కాయము వంచి, కష్టపడి, ♦ కట్టినదానికిఁ దృప్తిఁ జెంది, యే
మాయయు మర్మమున్ గనక ♦ మానక కార్యము లాచరించి యా
దాయము శూన్యమైనను స ♦ దా సదవృత్తిఁ జేసి 'దైవమే
సాయము మా' కటంచనెడి ♦ సౌమ్యుల [illegible] బ్రోవు శంకరా.

ఉ. పన్నులు భారమై పెఱుఁగెఁ; ♦ బాలకులా యదయాత్ములైరి; చే
నున్న పరిశ్రమల్ తొలఁగె ♦ నుర్వి క్రమంబున సారహీనమై
యున్నది; యున్న వస్త్రములె ♦ యుండవు పాపము! కర్షకాళి! కా
పన్న శరణ్యా! నీవె గతి ♦ వారికి; బ్రోవుము దేవ! శంకరా.

చ. వ్యయ మధికంబుగాఁ దొడఁగె♦నాయముఁ దగ్గెఁ; గ్రమంబుగా జలా
శయములుఁ బాడువాఱెఁ; బశు ♦ సంపద తగ్గుచునుండెఁ; బన్నుకే
నియుఁ దగు పంట రాదు; ఋణ ♦ నేఁతల దౌష్ట్యము లెక్కువయ్యెనీ
దయఁ గనకున్న గర్షకుల ♦ దారి యెటో? కృపఁ జూడు శంకరా.

చ. తఱిఁ గని నీరుఁ గట్టి బహు ♦ ధాన్యపుఁ బంటలఁ బండఁ జేయ నే
తెఱఁగున సౌను, నీటివస ♦ తిన్ గల భూములు గాకయుంట? తో
ల్కరి మొదలెప్డు వానకయి ♦ కర్షకు లబ్ధులు నాచి చూతు రా
తఱిఁగని వర్షలాభ మిడి ♦ ధన్యులఁ జేయుము వారి శంకరా.

మ. ఒరు నిందింపఁడు; కష్టసంతతి నెటో ♦ నోర్చున్; వృథా కాలమున్
జరుపన్ బోవఁడు లేశమాత్రమును; వా ♦ చాలత్వమున్ జూపఁ డో
గిర మెల్లన్నను దృష్టిఁ జెందు; జగ మే ♦ క్రేవన్ సదా మారునో
యరయన్ బూసని యోగియైతు; కృపఁ గా ♦ మ్మవ్వానిస్పైప శంకరా.

ఉ. వీరికి వారికిన్ దగవుఁ ♦ బెంచుచు, రచ్చలఁ బ్రాఁకఁ జేసి, యే
తీరున నైన నొకర్రుని ♦ తెన్నునఁ జేరి, ధనంబు లాగు వ్యా
పారము, హేయమైన కడు ♦ పాపపు జీవన మాట, దీని నె
వ్వారికి నైన వృత్తిగను ♦ వర్తిల జేయకు మయ్య! శంకరా.

చ. సకల చరాచరంబుల వి ♦ చారణఁ జేయఁగఁ, దావకాంశమే
ప్రకటితమైన యట్లు బహు ♦ భంగులఁ బెద్దలు నిర్ణయించఁగా
నొకఁడు మఱొకర్రునిం దన ప్ర ♦ యోజన కార్యమునం గలంచి పా
తకములఁ జేయఁ జూచు టతి ♦ దారుణకృత్యము గాదె శంకరా.

ఉ. త్యాగులకున్ సతంబు ధన ♦ ధాన్యము లాయువు నిచ్చి బ్రోచి, రై
రాగుల సానుపుంగవుల ♦ రమ్యవిభూతులఁ బండితాళి న
భ్యాగతులన్ బునీతుల న ♦ భాగ్యుల గట్టిగఁ జేయఁ జూడ నీ
వేగతి, బ్రోవవే పశుప ♦ తీ! గిరిజాధవ! దేవ! శంకరా.

శా. ఈవే దేవుఁడ, వీవె పాలకుఁడ, వీ ♦ వే సాక్షిమాత్రుండవున్
భావాతీతము నీప్రవర్తనః మహాం ♦ భావుల్ సదా పాప పా
రావారంబున హింసఁ గాంత్రుః నిను జే ♦ రన్ లేరుః నన్నాయహం
భావంబుం దరిఁ జేరకుండ దయచేఁ ♦ బాలింపుమా శంకరా.

ఉ. ఈధర నెంతకాల మిటు ♦ లీ తను వుంచఁగ నెంచినాఁడవో
నీదయ నంతకాల మిటు ♦ నిన్ భజియించుచు నుందునట్లు, లే
బాధయు నొందనట్లు, ఋజు ♦ వర్తిని జేసి యట్టులుంచి నీ
పాదము చెంత నాపిదప ♦ వాసిగ నిల్పుము నన్ను శంకరా.

చ. కరములు నీదు పూజలను, ♦ కాయము నీదగు సేవలందు, నీ
సరస కథా కలాపము వి ♦ చారణ సేయుట యందు బుద్ధి, నీ
చరితములన్ వినం జెవులు, ♦ చారుతరంబుగఁ బాడఁ గంఠమున్,
గరము నిమగ్నమై నెలయఁ ♦ గా వర మీయవె నాకు శంకరా.

చ. సతతము నీదు ప్రార్థనల ♦ సల్పెడి భక్తిని, ప్రేమ గౌరవా
న్వితమగు సద్గుణావళిని, ♦ విశ్రుత సత్యపరాయణ వ్రతా
చతురమతం, బహింస, బుధ ♦ సంగతిఁ గల్గెడి బుద్ధి నిన్, గృపా
రతి నతి దీక్ష నిచ్చి నను ♦ రక్షణఁ జేయవె, దేవ! శంకరా.

ఉ. సత్యము, శౌచమున్, దయయు, ♦ సజ్జన సంగతి, సాత్త్వికంబు, స
త్కౌశల్య, ముదారభావమున్, ♦ నిరతి, ధర్మపథానువృత్తి, యనా
న్యత్వము, భక్తి భావము, ఘనంబగు ప్రేమము, నాకొసంగుమా
నిత్యము నిన్ను వేఁడెదను ♦ నీలగళా! నటరాజ! శంకరా.

చ. ధర యరదంబు, సారథి వి ♦ ధాత్రుఁ, డనంతుఁడు నారి, మేరు భూ
ధరము శరాసనంబు, శశి ♦ ధామనిధుల్ రథచక్రముల్, శ్రుతుల్
తురగము, లబ్ధి యమ్ముఁబొది, ♦ తూపు రమాపతి, యై వెలుంగ సి
పరి మద భంజనంబుఁ బ్రదపు ♦ రాంతముఁ జేసితివయ్య! శంకరా.

చ. ఒక సతి సర్వమంగళ గ ♦ దోయి దయాపరిపూర్ణ నీకు; వే
ఱొక సతి గంగ లౌకిక జ ♦ నోర్జిత పాపములన్ హరించు; తా
రక మద భంజనుండు, గజ ♦ రాజ ముఖుండును పుత్రులైరి; తా
వక శుభ నామమా; పతిత ♦ పావనమై తగునయ్య! శంకరా.

శా. ఆచార్యుండును, రామకృష్ణుఁడు, వివే ♦ కానందుఁ, డేసన్మత
ప్రాచీనత్వము, సర్వసమ్మతము, సం ♦ భావ్యత్వమున్ దేశ దే
శాచార్యాళికిఁ దెల్పి పేరుఁ గనిరో, ♦ యాభారతీయుండనై
నీచారిత్రము నెన్ని, నిన్ గొలుచుట ♦ న్నే ధన్యుఁడన్ శంకరా.

ఉ. పుట్టితి భారతావనిని ♦ బుణ్యతమంబగు నాంధ్రభూమిఁ, జే
పట్టితి కైతులెల్ల పరి ♦ పాటిగ సల్పెడి సేద్యవృత్తి, నా
బట్టితి నీకృపాధురినిఁ ♦ బ్రార్థనఁ జేసియుఁ గొంత కొంత నే
నెట్టిఁడ నైన ధన్యుఁడనె ♦ యింతకు కారణ మీవె శంకరా.

ఉ. శ్రీయుత యాళ్ల వంశమున ♦ శ్రీయును విద్యయు రూపు దెల్వియున్
న్యాయ పథాను వర్తనము ♦ నమ్రతఁగల్గి యశస్వితా శివు
న్నాయున, కమ్మనాంబకును, ♦ నందనుఁడన్; హరిపర్వతాఖ్యుఁడన్
సాయము నీవె యంచు నిను ♦ సంస్తుతిఁ జేసెడివాఁడ; శంకరా.

ఉ. కాఁచినవాఁడ వీవెగద ♦ క్రౌర్యము లెందఱు చేసిన నన్నున్?
జూచినవాఁడ వీవెగద ♦ సొంపుగఁ జల్లని వీక్షణాళితోఁ
బ్రోచినవాఁడ వీవెగద ♦ పోవగ నాదగు తప్పు లన్ని? నీ
వాడల [illegible] ♦ [illegible] బ్రోవు శంకరా.

ఉ. పాలక పాలితుల్ గలిసి, ♦ పాలును నీరును బోలె, నెమ్మినె,
గ్రాలెడినట్లు, జానపద ♦ గౌరవ సౌఖ్యములెల్ల భంగులన్
మేలిమి నొందు నెల్లపుడు ♦ మేదిని శాంతత నొప్పునట్లు, భూ
పాలకులన్ దయాభరణ ♦ భాసితులౌనట్టుగ, జేయు శంకరా.

చ. ధర నెపుడీతిబాధలును ♦ దారుణకర్మలు లేనియట్లు, నా
దరమతులౌచు భూపతులు ♦ ధర్మరతిన్ భువి నేలునట్లు, గ్రం
థరచన భక్తియుక్తుల స ♦ దా ప్రజ సమ్మచు నొప్పునట్లుగా
వర మిడుమా, యుమావర! శి ♦ వా! కరుణాకర! శర్వ! శంకరా.

చ. సకల జనోపయోగము ♦ చర్యయె జన్మకు నాటకం బటం,
చకలుషవృత్తి జీవులకు ♦ సర్వమటంచును, నోగణంబు
ప్రసలము చేసి చూపెనన ♦ వర్తిలుచున్నవి; యట్టివానిం దా
వక కరుణా కటాక్షముల ♦ వర్ధిలజేయుము నేన! శంకరా.

చ. పలుచన నిన్ను గొల్చి బలు ♦ పెంపును బొందిన వారలెందఱో
గలరు ధరాతలంబునను; ♦ గాని, భవత్పద నీరజాత దా
సులు కమలాక్షసృష్టముల ♦ బాలిన వారలు లేరు లేరు, ధ
...ల కభయప్రదాన మొదఁ ♦ గోరెడు దాతవు నీవు శంకరా.

ఉ. ఈశ్వర! బొందలుప్పి పురి ♦ నిచ్చ జనించి వసించు బాలనా
గేశ్వర! చంద్రశేఖర! గి ♦ రీశ్వర! కావ్యగిరి విహార! లో
కేశ్వర! దైత్యసంహార! మ ♦ హేశ్వర! యీశతకంబు నీకృతిన్
విశ్వక్షేత్రంబుగా గోరి నిను ♦ వేడుచు వ్రాసితి సర్వా! శంకరా.

ఉ. మంగళ మంబికాసతికి, ♦ మంగళ మాగజనేతకున్, సదా
గంగకు మంగళంబు, నన ♦ ఘుంబగు నీదగు భక్తకోటికిన్,
మంగళమయ్యా! జీవులకు, ♦ మంగళమా జగతీతలంబునన్,
మంగళ మయ్యా! నీ కిదె, యు ♦ మావర! శ్రీకర! శర్వ! శంకరా.

సంపూర్ణము.